ఐక్యంగా ఉంటేనే సంతోషం

జిల్లాకేంద్రంలో వయోవృద్ధులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్,జిల్లా అధికారులు

- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఎదులాపురం,అక్టోబర్ 5 : కుటుంబ సభ్యులంతా కలిసి ఉంటేనే సంతోషాలు అని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలోఅంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వృయోవృద్ధులతో ప్రేమగా, శాంతియుతంగా మాట్లాడాలన్నారు. వయోవృద్ధుల రక్షణకు పకడ్బందీగా చట్టాలు ఉన్నాయన్నారు. 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల , వయోవృద్ధుల పోషణ , సంక్షేమ చట్టాన్ని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో ఎన్నో మార్పులు జరిగాయాని గుర్తుచేశారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే మిల్కా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కారించారు. అలాగే జడ్పీ సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, విశ్రాంత ఉద్యోగు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వయోవృద్ధుల సమఖ్య జిల్లా అధ్యక్షుడు దేవీదాస్ దేశ్‌పాండే, సైడ్స్ ఎన్జీవో ప్రతినిధి సురేందర్, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద, వయోవృద్ధులు తదితరులు ఉన్నారు.

బ్యాగుల పంపిణీ

తాంసి, అక్టోబర్ 5 : పొన్నారి ప్రాథమిక పాఠశాలలో మహితా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాగులు అందించిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. వైస్ ఎం పీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్ అండె అశోక్, ఫౌండేషన్ సభ్యులు రామన్న, లింగన్న పాల్గొన్నారు.

46 మందికి పోలీసు ఉద్యోగాలు

ఎదులాపురం,అక్టోబర్5 : బీసీ స్టడీసర్కిల్‌లో శిక్షణ పొందిన 90 మందిలో 46 మంది పోలీసు ఉద్యోగాలు సాధించారని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి కే.రాజలింగు గురువారం ఒక ప్రటకలో తెలిపారు. ఇందులో 20 మందికి సివిల్ కానిస్టేబుల్, 22 మంది ఏఆర్, 13 మంది టీఎస్ఎస్పీ బెటాలియన్, ఒకరు జైల్‌వార్డెన్‌గా ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన వారిని డీబీసీడీవో రాజలింగు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జీ ప్రవీణ్ కుమార్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అందరి భాగస్వామ్యంతోనే ఎంపిక

నార్నూర్,అక్టోబర్ 5 : అందరి సహకారంతోనే మాన్కాపూర్ పంచాయతీ 'నీతిఆయోగ్' కార్యక్రమానికి ఎంపికైందని సర్పంచ్ రాథోడ్ సావీందర్ అన్నారు. సర్పంచ్ ఢిల్లీకి వెళ్లి వచ్చిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపెద్దలు, యువకుల ఆధ్వర్యంలో గురువారం సభను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ సావీందర్, ఉప సర్పంచ్ రాయి సిడాం రూప్‌దేవ్, పంచాయతీ కార్యదర్శి లవ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నీతిఆయోగ్ కార్యక్రమం ద్వారా గ్రామంలో మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ ప్రసంగించిన పలు అంశాలు ప్రజలకు వివరించారు. అనంతరం సంకల్ప సప్తహా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెస్రం రూప్‌దేవ్, మాజీ సర్పంచ్ మెస్రం మోతీరాం, మెస్రం బాదిరావ్, కోట్నాక్ నానాజీ, కోట్నాక్ నాగోరావ్, శేడ్మారావ్, భీంరావ్, శివాజీ తదితరులు ఉన్నారు.

పీవీటీజీలకు కోచింగ్

ఉట్నూర్, అక్టోబర్ 5 : గిరిజన గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం పీవీటీజీ తెగల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ సీవోఈలో 50 మంది విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులైన వారు మెమో, కుల ధ్రువీకరణ పత్రాలతో రీజనల్ కోఆర్డినేటర్ ఉట్నూర్ నందు సమర్పించాలని ఆమె సూచించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

నార్నూర్, అక్టోబర్ 5 : ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. నార్నూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో భీంపూర్ కొలాంగూడలో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశా రు. దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్న వా రిని పరీక్షించి మందులు అందించారు. అలాగే గర్భిణులకు ఐరన్ మాత్రలు అందించారు. ఆరుగురిని మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో పీహెచ్‌సీకి తరలించారు. సర్పంచ్ రా థో డ్ విష్ణు, ఉప సర్పంచ్ రుక్మిణి, ఏఎన్ఎం శ్యాం కా, హెల్త్ అసిస్టెంట్ జవహర్‌లాల్, నరేందర్ ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య పర్యవేక్షకుడు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నార్నూర్, అక్టోబర్ 5 : గాదిగూడ మండలంలోని చిత్తగూడ కొలాం శాటిలైట్ పాఠశాలలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని గాదిగూడ పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారి పవార్ రవీందర్ తెలిపారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. అలాగే విద్యార్థులు వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కుమ్ర భీంజీ, హెల్త్ అసిస్టెంట్ సురేశ్ ఉన్నారు.

నేడు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

నార్నూర్,అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 6న స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయునున్నట్లు ఎంపీడీవో కావల రమేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జడ్పీ చైర్మ న్ రాథోడ్ జనార్దన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

మున్సిపల్ ఎంప్లాయీస్ కార్యవర్గం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : మున్సిపల్ కార్యాలయంలో టీఎన్జీవోస్ అనుబంధ మున్సిపల్ ఎంప్లాయీస్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా జాదవ్ కృష్ణ, అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఓరగంటి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా నూస్రత్ అలీతోపాటు పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, టీఎన్జీవో అధ్యక్షుడు అశోక్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు.

విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : ఈనెల 8న హైదరాబాద్ నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న యాదవ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిక్కాల రవి కిరణ్ పిలుపునిచ్చారు. సా యివైకుంఠ ట్రస్ట్ కార్యాలయంలో సభ్యులతో కలి సి గురువారం పోస్టర్‌ను విడుదల చేశారు. సభ కు ముఖ్యఅతిథిగా ప్రముఖ హోమియోపతి వైద్యు డు రవికిరణ్ యాదవ్ హాజరుకానున్నట్లు తెలిపా రు. సభ్యులు నవీన్ యాదవ్, మట్ట శ్రీని వాస్, ఆశన్న, రామన్న, స్వప్నిల్, మహేందర్ పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని కిసాన్ చౌక్‌లో రైతు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

రైతు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా కిసాన్ చౌక్‌లో ఏర్పాటు చేసిన రైతు విగ్రహాన్ని ఎమ్మెల్యే జోగు రామన్న ముఖ్య అతిథిగా హాజరై రైతు సంఘాల నాయకులతో కలిసి గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.15 లక్షల వ్యయంతో కిసాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ • బతుకమ్మ చీరెల పంపిణీ

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని కేతిరికే కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీకి వచ్చిన అతిథులకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు.నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ఆత్మీయ కానుక

బేల, అక్టోబర్ 5 : రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ ఆత్మీయ కానుకగా బతుకమ్మ చీరెలు అందిస్తున్నాడని ఎంపీపీ వనితాతాత్రే అన్నారు. మండలంలోని గూడ, మనియార్‌పూర్, దహిగాం తదితర గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరెలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నవర్గాల వారు తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కానుకులు అందిస్తున్నారని చెప్పారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుంటే ప్రతి పక్ష నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. అమెరికా నుంచి వచ్చిన ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్ రెడ్డి మహిళలకు కుక్కర్లను అందించాడని, అయినా కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే పట్టం కట్టడం ఖాయామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దహిగాం సర్పంచ్ వారాడే అంబుతాయి, నాయకులు గంభీర్ తాత్రే, విఠల్‌వారాడే, తాన్‌భా తాత్రే, మహిళలు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ 14 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవుల వెంకన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

సఖీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 5 : జిల్లాకేంద్రంలోని విజయ పారామెడికల్ కళాశాల విద్యార్థినులకు జిల్లా సఖీ బృందం సభ్యులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు సరస్వతి మాట్లాడుతూ గృహహింస, వరకట్న వేధింపులు, మహిళలు పని చేసే చోట ఇబ్బందులు, లైంగిక హింస, ఆడ పిల్లల అక్రమ రవాణా తదితర సమస్యలు ఉంటే వెంటనే హెల్ప్ లైన్ నంబర్ 181కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైకో సోషల్ కౌన్సెలింగ్ అధికారి లావణ్య, ప్రిన్సిపాల్ సాజీద్ పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి చెంత తెల్లగుడ్లగూబ

జిల్లాకేంద్రంలోని వినాయక చౌక్‌లో గల శ్రీరామచంద్ర గోపాలాకృష్ణ మఠంలో గురువారం రావి చెట్టుపై తెల్ల గుడ్లగూబ దర్శనమిచ్చింది. పూజలు చేసేందుకు వచ్చిన భక్తులు గుడ్లగూబ గురించి పండితులను అడగగా.. తెల్ల గుడ్లగూబ శ్రీ మహాలక్ష్మీ వాహనమని తెలపడంతో కొందరు మహిళలు గుడ్లగూబకు హారతి ఇచ్చారు.

- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, అక్టోబర్ 5